
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
: fb.com/vaartha Digital
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
31-5-2025 శనివారం






ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ





నేడే హైటెక్స్ లో మిస్ వరల్డ్ 2025 ఫైనల్


## అమరావతిపై విమర్శలు సైబరాబాద్ నాటివేనన్న చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంపై వస్తున్న విమర్శలు కొత్తేమి కావని, ఇదే తరహా ఆరోపణలు గతంలో సైబరాబాద్ అభివృద్ధి సమయంలోకూడా వచ్చాయని సీఎం చంద్రబాబు నాయుడు గుర్తు చేశారు. ఇటీవల ఢిల్లీలో ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాన్ని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచి ఒక్క పైసా ఖర్చు పెట్టకుండా రాజధాని అభివృద్ధి జరగడం కొందరికినచ్చట్లేదనిచంద్రబాబు వ్యాఖ్యానించారు. నాకు మంచి పేరు వస్తుందన్న అసూయతోనే ప్రత్యర్థులు విమర్శలు చేస్తున్నారు అని పేర్కొన్నారు. ఆయన మాటల్లో నిజం ఉందనేలా గతంలో హైదరాబాద్ అభివృద్ధి సమయంలోనూ అదే తంతు కొనసాగిందని చెప్పారు. కాంగ్రెస్ నేతలు అప్పట్లో ఒక్క హైదరాబాద్లోనే డబ్బు ఖర్చు చేస్తున్నాడు అని ఆరోపణలు చేశారట. కానీ, రాష్ట్ర ప్రభుత్వ నిధులు లేకుండానే ఆ ప్రాంతానికి పెట్టుబడులు వచ్చాయని, ఇప్పటికీ తెలంగాణ ఆదాయంలో 75 హైదరాబాద్నుంచే వస్తోందని తెలిపారు. అదే తీరులో అమరావతి అభివృద్ధిజరుగుతోందనిచెబుతున్నారు. అమరావతి కోసం 33,000 ఎకరాల భూమిని రైతులు స్వచ్ఛందంగా ఇచ్చిన విషయాన్ని చంద్రబాబు గర్వంగా చెప్పారు. ఆ భూమినివాణిజ్యపరంగా ఉపయోగించిఆదాయంసృష్టించామనీ, నిర్మాణంలో రైతులభాగస్వాములవ్వడం వల్ల వారికి ఆర్థికంగా లాభం చేకూరుతోందని వివరించారు. రైతులు నేనేన్నాక భూములు ఇచ్చారు, ఇది కొందరికి జీర్ణించట్లేదు. అందుకేవిమర్శలువ్యాఖ్యానించారు. చంద్రబాబుమాటల్లో, ఒక ఆలోచన నా మైండ్‌లో పడ్డాక అది కార్యరూపం దాల్చేదాక నా >>2

## నేడే హైటెక్స్ లో మిస్ వరల్డ్ 2025 ఫైనల్

సాయంత్రం 6:30 నుంచి అర్ధరాత్రి వరకు ఫైనల్ పోటీలు జరుగనున్నాయి.




ప్రతిష్టాత్మకమైన మిస్ వరల్డ్ 2025 పోటీలు చివరి అంకానికి చేరుకున్నాయి. ఈసారి ఈ అంతర్జాతీయ సుందరీ పోటీకి హైదరాబాద్ గర్వంగా వేదికగా మారింది. హైటెక్స్‌లో ఇవాళ (మే 31) సాయంత్రం 6:30 నుంచి అర్ధరాత్రి వరకుఫైనల్ పోటీలు జరుగనున్నాయి. విశ్వసుందరి కిరీటం కోసం నాలుగు ఖండాలకు చెందిన 40 మంది అందగత్తెలు ఒకరితోఒకరు పోటీపడనున్నారు. ఇండియా తరఫున నందినీ గుప్తా రేసులోఈ భారీ పోటీలో భారత్ తరఫున నందినీ గుప్తాగెలుపుకోసం బరిలో ఉన్నారు. దేశవ్యాప్తంగా చాలామంది నందినీ విజయం కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. నందినీ ఇప్పటికే కొన్ని రౌండ్లలో తన ప్రతిభను చాటుతూ చాలా మంది జ్యూరీలను ఆకట్టుకున్నారు. మిస్ వరల్డ్ టైటిల్‌భారత్‌కురావాలని ఎంతో మంది ఆకాంక్షిస్తున్నారు. ప్రపంచ ప్రతినిధులతో హైదరాబాద్ మెరిసిపోతోంది. ఈ మెగా ఈవెంట్‌కు వివిధ దేశాల నుంచి వచ్చిన సుందరాంగనులతో పాటు, సినీ రంగానికి చెందిన ప్రముఖులు, వ్యాపార రంగ ప్రతినిధులు >>2

## రాజీవ్ యువ వికాసం తొలి విడతలో ఎంత మందికంటే?



తెలంగాణ ప్రభుత్వంయువతలో స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసంపథకం అమలు దశలోకి ప్రవేశించింది. ఈ పథకం కింద ఇప్పటివరకు 16.23 లక్షల దరఖాస్తులు వచ్చాయి. వీటిలో తొలి విడతగా లక్ష మందికి రూ.50,000 వరకు లేదా లక్ష రూపాయల లోపు విలువ గల యూనిట్లకు మంజూరైన ప్రొసీడింగ్స్ జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా లబ్ధిదారులకు అందించనున్నారు. పూర్తి షెడ్యూల్ విడుదల - శిక్షణప్రారంభోత్సవాలుప్రధానమంత్రి కార్యాలయం నుంచి విడుదలైన షెడ్యూల్ ప్రకారం, జూన్ 2 నుంచి 9 వరకు యూనిట్లకు సంబంధించి ప్రొసీడింగ్స్ పంపిణీ జరుగుతుంది. అనంతరం, జూన్ 10 నుంచి 15 వరకు లబ్ధిదారులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. వీటి ద్వారా యువతకు తమ స్వయం ఉపాధి యూనిట్ల నిర్వహణపై అవగాహన కల్పించనున్నారు. జూన్ 16నుంచి యూనిట్లను ప్రారంభించనున్నారు. వెనుకబడిన యూనిట్లకు త్వరలో నిధుల విడుదలతొలి విడత అనంతరం రూ.12 లక్షల మధ్య, అలాగే రూ.24 లక్షల విలువ గల యూనిట్లకు కూడా త్వరలోనే నిధుల మంజూరు జరగనుంది. ఈ పథకం ద్వారా ఉపాధి కోసం ఎదురుచూస్తున్న యువతకు ఒక స్థిరమైన ఆదాయ మార్గంలభించనుండగా, రాష్ట్రంలో యువతలో ఆర్థిక స్వావలంబనను పెంపొందించేందుకు ఇది కీలకంగా మారనుంది.

## గద్దర్ సినీ అవార్డులపై రేవంత్ రెడ్డికి నాగబాబు ధన్యవాదాలు



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గద్దర్ అవార్డులు ఇప్పుడు సినిమా పరిశ్రమలో ప్రత్యేక స్థానం ఏర్పరచుకుంటున్నాయి. ప్రజాకవి గద్దర్ పేరుతో ఈ వార్డులనప్రదానం చేయడం ద్వారా తెలంగాణ ప్రభుత్వం ఆయన భావజాలాన్ని, ప్రజాపక్షత్వాన్ని గౌరవిస్తోంది. ఇటువంటిపురస్కారాల్లోకమిటీ కుర్రోళ్లు చిత్రం రెండు విభాగాల్లోఅవార్డులను పొందడం గర్వకారణం అని ప్రముఖ నటుడు, నిర్మాత నాగబాబు పేర్కొన్నారు. నిహారికకు గౌరవం, నాగబాబుకు గర్వంనాగబాబు తన కుమార్తె నిహారిక నిర్మించిన తొలి చిత్రం ˝కమిటీ కుర్రోళ్లుకు గద్దర్ అవార్డుల్లో జాతీయ సమైక్యత, మత సామరస్యం, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఉత్తమ చిత్ర అవార్డు, అలాగేదర్శకుడు యదు వంశీకి ఉత్తమ తొలి చిత్రం దర్శకుడు అవార్డు లభించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. రేవంత్ సర్కార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలుప్రజాకవిగద్దర్‌పేరిటతెలంగాణ ప్రభుత్వం ఫిల్మ్ అవార్డులు ఏర్పాటు చేసి, ఆయన గౌరవాన్ని మరింత పెంచిందని నాగబాబు తన పోస్టులో పేర్కొన్నారు. ఈసందర్భంగాముఖ్యమంత్రిరేవంత్ రెడ్డికి,సినిమాటోగ్రఫీమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. >>2



## చైనాకు మరో బాంబు పేల్చిన ట్రంప్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనా ను చావు దెబ్బ కొట్టే రీతిలో శుక్రవారం మరో కీలక ప్రకటన చేశారు. యుఎస్‌లోకి ఉక్కు దిగుమతులపై సుంకాలను 25 నుండి 50 కి పెంచే ప్రణాళికలను డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు, ఇది ప్రపంచ వాణిజ్య యుద్ధాన్ని మరింత తీవ్రతరం చేసింది. ఈ నిర్ణయం జూన్ 4 నుండి అమల్లోకి వస్తుందని ట్రంప్ ప్రకటించారు. అమెరికన్‌ఉక్కుపరిశ్రమ, ఉద్యోగాల సురక్షించడం లక్ష్యంగా ట్రంప్ సర్కారు పెట్టుకుంది. దీనివల్లస్టీల్‌కంపెనీలషేర్లుభారీగాపెరిగాయి. పెన్సిల్వేనియాలోని పిట్స్ బర్గ్ సమీపంలో జరిగిన ర్యాలీలో ఆయన ఈ ప్రకటన చేశారు, అక్కడ జపాన్ కంపెనీ నిప్పాన్ స్టీల్ మరియు యుఎస్‌స్టీల్‌మధ్యజరిగిం14.9బిలియన్లఒప్పందాన్నిఆయనప్రస్తావించారు. మేముఉక్కుపైసుంకాన్ని మరో 25 పెంచుతున్నాము. ఇప్పుడు అది 50 అవుతుంది. ఇది అమెరికా ఉక్కు పరిశ్రమను మరింత సురక్షితంగా చేస్తుందని ఆయన అన్నారు. ఈ కొత్త సుంకం జూన్ 4 నుండి అమల్లోకి వస్తుంది. దీనిని ట్రంప్ ప్రపంచ వాణిజ్య విధానంలో భాగంగా పరిగణిస్తున్నారు. ఇది చైనాతో కొనసాగుతున్న వాణిజ్య యుద్ధాన్ని మరింత తీవ్రతరం చేస్తుంది. ఈ ప్రకటనకు కొన్ని గంటల ముందు, ట్రంప్ కూడా చైనా ముఖ్యమైన ఖనిజాలకు సంబంధించిన ఒప్పందాలను ఉల్లంఘిస్తోందని ఆరోపించారు. ఉక్కు కంపెనీల షేర్లుపెరిగాయి:ఈ నిర్ణయం ప్రకటించిన తర్వాత, ఉక్కు తయారీ సంస్థ క్లీవ్‌ల్యాండ్‌క్లిఫ్స్ ఇంక్ షేర్లు మార్కెట్ ముగిసిన తర్వాత 26 పెరిగాయి. సుంకాల పెంపు దేశీయ కంపెనీలకు ప్రయోజనం చేకూరుస్తుందని పెట్టుబడిదారులు ఆశిస్తున్నారు.

**రస్ట్ బెల్ట్ కర్మాగారాల్లో చిగురిస్తున్న ఆశలు..**

ఒకప్పుడు అమెరికా పారిశ్రామిక శక్తికి చిహ్నంగా ఉన్న యుఎస్ స్టీల్ యొక్క మోన్ వ్యాలీ వర్క్స్ ప్లాంట్ నుండి ట్రంప్ ఈ ప్రకటన చేశారు. ఇప్పుడు ఈ ప్రాంతం ఎన్నికల దృక్కోణం నుండి ట్రంప్‌కు కూడా చాలా ముఖ్యమైనది. పెన్సిల్వేనియా వంటి రాష్ట్రాల్లో ఇటువంటి ప్రకటనలు కార్మిక వర్గంలో ఆయనకు మద్దతు పొందడానికి సహాయపడతాయి. గతంలో కూడా సుంకం విధించబడింది : జనవరిలో తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే ట్రంప్ ఉక్కు, అల్యూమినియంపై 25 సుంకం విధించడం గమనార్హం. ఇప్పుడు వారు ఛార్జీలను పెంచడం ఇది రెండోసారి. 2018 ప్రారంభంలో, అతను చైనాపై 50 బిలియన్ల విలువైన పారిశ్రామిక ఉత్పత్తులపైసుంకాలనువిధించాడు. ఏఉత్పత్తులుప్రభావితమవుతాయి: కొత్త సుంకం ముడి ఉక్కును మాత్రమే కాకుండా స్టెయిన్‌లెస్ స్టీల్ >>2

## టర్కీకి ఊహించని షాక్ ఇచ్చిన భారత్



### పాకిస్థాన్ కు కాపు కాసిన టర్కీకి

### ఆపరేషన్ సింధూర్ సమయంలో భారీగా డ్రోన్లు,

### పాకిస్థాన్ కు సపోర్ట్ చేసింది.

టర్కీ కష్టాల్లో ఉన్నప్పుడు భారత్‌మానవతా దృక్పథంతో ఆదుకుంది. కానీ టర్కీ మాత్రం మన చిరకాల శత్రువు పాకిస్థాన్ కు సపోర్ట్ చేసింది. ఆపరేషన్ సింధూర్ సమయంలో భారీగా డ్రోన్లు, మిలిటరీని పంపించింది. దీంతో భారత్ లో టర్కీపై విమర్శలు వెల్లువెత్తాయి. బాయికాట్ టర్కీ నినాదం ఉవ్వెత్తున ఎగిసింది. అయితే తాజాగా టర్కీకి మరో ఊహించని షాక్ ఇచ్చింది భారత్. టర్కీకి కోలుకోలేని దెబ్బటర్కీకి భారత్ ఊహించని రిటర్న్ గిఫ్ట్ ఇచ్చింది. చేసిన సాయం మరచి పాకిస్థాన్ కు కాపు కాసిన టర్కీకి కోలుకోలేని దెబ్బ కొట్టింది భారత్. టర్కీ ఎయిర్ లైన్స్ తో భారత్ కు చెందిన ఇండిగో ఎయిర్ లైన్స్ ఒప్పందం రద్దు చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. మూడు నెలల్లో ఇరు సంస్థల మధ్య ఉన్న ట్రావెల్ ఒప్పందం రద్దు చేసుకోవాలని సూచనలు చేసింది. టర్కీకి చెందిన సెలెబ్ ఏవియేషన్ అనే వైమానిక సంస్థ భారత్ లోని9కీలక ఎయిర్ పోర్టుల్లో సేవలు అందిస్తోంది. ఢిల్లీలోని అంతర్జాతీయ ఎయిర్ పోర్టు కూడా లిస్టులో ఉంది. అయితే కొన్ని వారాల క్రితం సెలెబ్ ఏవియేషన్ సంస్థకు సెక్యూరిటీ క్లియరెన్స్‌ను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. తాజాగాఎయిర్ ఇండియా సంస్థను కూడా సెలెబ్ ఏవియేషన్ తో ఉన్న ఒప్పందం రద్దు చేసుకోవాలని సూచనలు చేసింది. 3 నెలల్లో ఈ ప్రక్రియ పూర్తి కావాలని విజ్ఞప్తి చేసింది కేంద్ర ప్రభుత్వం. టర్కిష్ ఎయిర్ లైన్స్ కు చెందిన రెండు బోయింగ్ 777 విమానాలను ఎయిర్ ఇండియా లీజుకు తీసుకుని నడుపుతోంది. అయితే ఇటీవల లైసెన్సు పూర్తి కాగా లైసెన్సు మరో 6 నెలలు పొడిగించాలని కేంద్ర వైమానిక శాఖ వద్ద దరఖాస్తు పెట్టుకుంది ఎయిర్ ఇండియా. అయితే ఈ రిక్వెస్ట్ ను కేంద్ర ప్రభుత్వం తోసిపుచ్చింది. ఈ క్రమంలో టర్కిష్ ఎయిర్ లైన్స్ తో ఒప్పందం తక్షణమే రద్దు చేసుకోవాలని ఎయిర్ ఇండియాకు ఆదేశాలు జారీ చేసింది. అయితే ఎయిర్ ఇండియా మాత్రం.. తక్షణమే అంటే బుకింగ్స్ చేసుకున్న ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తుతాయని 3 నెలలు గడువు కావాలని కోరగా అందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. ఆగస్టు 31 లోపు ఇరు సంస్థల మధ్య జీరో సంబంధాలు ఉండాలని స్పష్టం చేసింది. పహల్గాం ఉగ్రదాడిని ఖండించక పోవడమేకాకుండా ఆపరేషన్ సింధూర్ సమయంలో పాకిస్థాన్ ఫుల్ సపోర్ట్ చేసిన టర్కీకి ఈ విధంగా భారత్ బుద్ధి చెబుతోంది. ఇప్పటికే బాయికాట్‌టర్కీ నినాదం సామాజిక మాధ్యమాల్లో ఊపందుకుంది. టర్కీకి చెందిన అనేక వస్తువులను భారత్ బ్యాన్ చేసింది. టర్కీ నుంచి దిగుమతులు నిలిపివేసింది.




## నార్వే చెస్ టోర్నీలో గుకేశ్ ఘన విజయం >>2

## గుజరాత్‌పై ముంబై గెలుపు >>2

### ముంబై 20 పరుగుల తేడాతో

### గుజరాత్‌పై ఉత్కంఠ విజయం

## ప్రీక్వార్టర్స్‌లోకి ప్రవేశించిన సబలెంకా, స్వియాటెక్



ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నమెంట్ ఉత్కంఠభరితంగా కొనసాగింది. ఈ టోర్నీలో ప్రపంచ నంబర్ వన్ అరియానా సబలెంకా డిఫెండింగ్ ఛాంపియన్ ఇగా స్వియాటెక్ ప్రీక్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లారు. వీరితో పాటు నాలుగో సీడ్ పావొలిని, ఎనిమిదో సీడ్ క్విన్ వెన్‌జెంగ్, 12వ సీడ్ రిబాకినాలు కూడా ప్రీక్వార్టర్స్‌లోకి చేరారు. పురుషుల సింగిల్స్‌లో లొరెంజో ముసెట్టి(ఇటలీ), పదో సీడ్ హోల్గర్ రూన్(డెన్మార్క్) ప్రీక్వార్టర్స్ కి చేరాడు. ఆయనతో పాటు టామీ పాల్(అమెరికా), పాపిరిన్(ఆస్ట్రేలియా) కూడా ప్రీక్వార్టర్స్‌లో చేరారు. పురుషుల డబుల్స్‌లో భారత ప్లేయర్ యూకీ బాంబ్రీ తన అమెరికా భాగస్వామితో కలిసి ప్రీక్వార్టర్ ప్రవేశించాడు. డిఫెండింగ్ మహిళల ఛాంపియన్ ఇగా స్వియాటెక్, టాప్ సీడ్ అరియానా సబలెంకా ఫ్రెంచ్ ఓపెన్‌లో నాల్గవ రౌండ్‌కు చేరుకున్నారు. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లలో ఇగా స్వియాటెక్, అరియానా సబలెంకాలు ఒక్క సెట్ కూడా ఓడిపోకుండానే ప్రీక్వార్టర్స్ చేరారు. గ్రాండ్ స్లామ్ ఛాంపియన్ సబలెంకా 62, 63 తేడాతో ఓల్గా డానిలోవిచ్‌ను ఓడించింది. రోలాండ్ గారోస్‌లో తన ఐదు ప్రధాన టైటిళ్లను గెలుచుకున్న ఇగా స్వియాటెక్, జాక్వెలిన్ క్రిస్టియన్‌ను 62, 75 తేడాతో ఓడించింది. ఫ్రెంచ్ ఓపెన్‌లో ఇది ఆమెకు వరుసగా 23వ విజయం. ఈ సంవత్సరం ఆరు సింగిల్స్ ఫైనల్స్‌కు 27 ఏళ్ల అరియానా సబలెంకా చేరుకుంది. గత సంవత్సరం ఇక్కడ తన వరుసగా మూడవ ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్‌ను గెలుచుకున్న తర్వాత ఇగా స్వియాటెక్ తన మొదటి ఫైనల్‌కు చేరుకోవడానికి ప్రయత్నిస్తోంది. మహిళల మ్యాచ్‌లలో, ఒలింపిక్ ఛాంపియన్ క్విన్ వెన్‌జెంగ్ 18 ఏళ్ల క్వాలిఫైయర్ విక్టోరియా ఎంబోకోను 6 3, 64 తేడాతో ఓడించింది. 16వ ర్యాంక్ క్రీడాకారిణి అమండా అనిసిమోవా, లియుడ్మిలా సామ్సోనోవా కూడా తమ మ్యాచ్‌లను గెలుచుకున్నారు. మహిళల విభాగంలో, అమెరికాకు చెందిన రెండవ సీడ్ కోకో గౌఫ్ కూడా విజయంతో తదుపరి రౌండ్‌కు వెళ్లగలిగారు. ఇక, పురుషుల సింగిల్స్ మూడో రౌండ్‌లో ఎనిమిదో సీడ్ లొరెంజో ముసెట్టి(ఇటలీ) మరియానోనవోన్‌ను, హోల్గర్ రూన్ ఫ్రాన్స్‌కు చెందిన క్వెంటిన్ హాలిస్‌ను ఓడించాడు. అమెరికాకు చెందిన 12వ సీడ్ టామీ పాల్ కరెన్ ఖచనోవ్‌ను ఓడించి తదుపరి రౌండ్‌కు చేరుకున్నాడు. టాప్ సీడ్ యానిక్ సిన్నర్ రెండవ రౌండ్ మ్యాచ్‌లో 38 ఏళ్ల ఫ్రాన్స్‌కు చెందిన రిచర్డ్ గాస్కెట్‌ను 63, 60, 64 తేడాతో ఓడించడం ద్వారా అతని కెరీర్‌ను ముగించాడు. ఫ్రెంచ్ ఓపెన్ తర్వాత గాస్కెట్ ఇప్పటికే తన రిటైర్మెంట్ ప్రకటించాడు. సీడ్ అలెగ్జాండర్ జ్వెరెవ్, 14వ సీడ్ ఆర్థర్ ఫిల్స్ కూడా తమ తమ మ్యాచ్‌లను గెలిచారు. ఇరవై నాలుగు సార్లు గ్రాండ్ స్లామ్ ఛాంపియన్ అయిన నోవాక్ జొకోవిచ్ పాద సమస్యతో బాధపడుతూ మెడికల్ టైమ్ అవుట్ తీసుకున్నాడు. అయితే, అతను మూడు సెట్లలో కోరెంటిన్ మోటెట్ ను ఓడించాడు.

## 45 అడుగులపై నుంచి కారు బోల్తా అయినా ప్రాణాలు దక్కాయి

### ఖమ్మం జిల్లా వైరాలో శుక్రవారం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదం



ఖమ్మం జిల్లా వైరాలో శుక్రవారం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదం ఒక్కసారిగా అక్కడున్న ప్రతివ్యక్తినీ హడలెత్తించింది. వైరా నదిపై నిర్మించబడిన వంతెనపై 45 అడుగుల ఎత్తు నుంచి కారు పడిపోవడం, ఆ కారుపై ఇనుప చువ్వలతో నిండి ఉన్న లారీ కూడా పై నుంచి పడిపోవడం చూసిన వారు ప్రాణాలు పోయినట్లే అనుకున్నారు. అయితే అద్భుతం అనిపించేలా, ఆ కారులో ఉన్న ఐదుగురు ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడటమే అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ప్రమాదం ఎలా జరిగింది?విషయంలోకి వెళితే వైరా వంతెనపై ఒక లారీ ఇనుప చువ్వలతో వేగంగా వస్తుండగా, ముందు వెళ్తున్న కొబ్బరి బొండాల వ్యాన్‌ను ఢీకొట్టింది. అదుపుతప్పిన లారీ అక్కడికక్కడే ఎదురుగా వస్తున్న ఓ కారును గుద్దేసింది. దాంతో పాటు లారీ, కారు రెండూ వంతెనపై నుంచి లోయలోకి పడిపోయాయి. రు బోల్తా పడటం, లారీలో ఇనుప చువ్వలు ఉండటం చూసి ప్రయాణికులు పెద్ద ప్రమాదం జరిగిందని భయపడ్డారు. కానీ కారులో ఉన్నవారంతా క్షేమంగా బయటపడ్డారు. అందులో ఉన్న ఐదుగురికి స్వల్ప గాయాలయ్యాయి. కారులో ఓ వృద్ధుడు ఇరుక్కొని ఉండగా పోలీసులు, స్థానికులు బయటకు తీశారు. డ్రైవర్‌కు గాయాలు - ప్రమాద కారణాలులారీ డ్రైవర్‌కు తీవ్ర గాయాలవడంతో అతడిని 108 అంబులెన్స్ ద్వారా సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి ప్రధాన కారణం లారీ వేగం, బ్రేక్‌లు పట్టకపోవడం, లేదా డ్రైవర్ అసావధానత కావచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. దీనిపై పూర్తి స్థాయిలో దర్యాప్తు కొనసాగుతోంది. అక్కడికి వచ్చిన వారంతా కారులో ప్రయాణికులు మృత్యుంజయులు అంటూ క్షతగాత్రులను ఓదార్చారు. కారు పడ్డ భాగంలో మున్సిపాలిటీ చెత్త ఉండటంతో ప్రమాద తీవ్రత తగ్గిందని స్థానికులు చెబుతున్నారు. అందుకే ప్రయాణికులు తీవ్ర గాయాలతో కాకుండా స్వల్ప గాయాలతో బయటపడ్డారని చెబుతున్నారు.

# నార్వే చెస్ టోర్నీలో గుకేశ్ ఘన విజయం



>>2భారత యువ గ్రాండ్‌మాస్టర్ దొమ్మరాజు గుకేశ్ నార్వే చెస్ టోర్నీలో సత్తాచాటాడు. శుక్రవారం జరిగిన ఓపెన్ రౌండ్4 హోరాహోరీ పోరులో గుకేశ్ అమెరికా జీఎం ఫాబియానో కరువనపై అద్భుత విజయం సాధించాడు. ఆఖరి వరకు నువ్వానేనా అన్నట్లు సాగిన పోరులో ఆర్మాగెడాన్ పద్ధతిలో గుకేశ్ విజయం సాధించాడు. గేమ్‌లో ఎక్కువ శాతం ఫాబియానో ఆధిపత్యం ప్రదర్శించినా విజయం సాధించడంలో విఫలమయ్యాడు. మరోవైపు ఇరిగేసి అర్జున్ నార్వే చెస్ దిగ్గజం మాగ్నస్ కార్ల్‌సన్ చేతిలో ఓటమిపాలయ్యాడు. మహిళల విభాగంలో కోనేరు హంపి వెన్‌జున్ చేతిలో ఓడగా, వైశాలి అన్నా ముజుచుక్‌ను ఓడించి ముందంజ వేసింది. ఫాబియానో కరువన ప్రపంచ ర్యాంకింగ్స్‌లో ముందుండే, అత్యుత్తమ ఆటగాడిగా గుర్తింపు పొందినవాడు. ఆయనపై గెలవడం అంటే చిన్న విషయం కాదు. అయితే గుకేశ్ అతనిపై విజయాన్ని సాధించి, తన ఆటతీరుతో ప్రపంచం మొత్తం చెస్ వర్గాలను ఆశ్చర్యపరిచాడు. ప్రారంభం నుంచే గుకేశ్ గేమ్‌పై పూర్తి నియంత్రణ చూపించాడు. మధ్యభాగంలో క్రమంగా ఆధిక్యం సంపాదించుకుంటూ, తన వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేసి కరువనకు ఛాన్స్ ఇవ్వకుండా గేమ్‌ను ముగించాడు. ఈ గెలుపుతో గుకేశ్ టోర్నీలో తన స్థాయిని మరింత పెంచుకున్నాడు. ఇప్పటికే టాప్ గ్రాండ్‌మాస్టర్ల జాబితా లో స్థానం సంపాదించిన గుకేశ్, ఇప్పుడు మరింతగా తన ర్యాంకింగ్‌ను మెరుగుపర్చుకునే దిశగా ముందడుగులు వేస్తున్నాడు. ఫాబియానో కరువన లాంటి ఘనతగల ఆటగాడిని ఓడించడంసామాన్య విషయం కాదు. గుకేశ్ దొమ్మరాజు 2024లో ప్రపంచ చెస్ ఛాంపియన్‌గా అవతరించారు, 18 ఏళ్ల వయస్సులో ఈ ఘనత సాధించిన అతను ప్రపంచంలోనే అతి చిన్న ఓపెన్‌కేటగిరి ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచారు . ఈ టోర్నీలో గుకేశ్ దొమ్మరాజు, మాగ్నస్ కార్ల్‌సన్‌తో మొదటి రౌండ్‌లో ప్రత్యక్షంగా తలపడనున్నారు, ఇది ప్రపంచ ఛాంపియన్‌తో ప్రపంచ రేటింగ్‌లో అగ్రస్థానంలో ఉన్న ఆటగాడి మధ్య ఆసక్తికరమైన పోటీగా మారింది .

# నేడే హైటెక్స్ లో మిస్ వరల్డ్ ఫైనల్



>>2హాజరుకానున్నారు. అంతర్జాతీయ మీడియా ఈ వేడుకను ప్రత్యేకంగా కవర్ చేస్తోంది. ప్రపంచ దృష్టి ప్రస్తుతం హైదరాబాద్‌పై ఉండడంతో రాష్ట్రానికి గ్లోబల్ స్థాయిలో గౌరవం కలగడం విశేషం. ఈ పోటీ ముగిసేలోపు కొత్త విశ్వసుందరిని ప్రకటించనుండగా, అందరూ ఉత్కంఠగా ఫలితాల కోసం ఎదురు చూస్తున్నారు.

# ఎలిమినేటర్ మ్యాచ్‌లోగుజరాత్‌పై ముంబై గెలుపు






>>2 ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా, శుక్రవారం జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో ముంబై 20 పరుగుల తేడాతో గుజరాత్‌పై ఉత్కంఠ విజయం సాధించింది. తొలుత రోహిత్‌శర్మ(50 బంతుల్లో 81, 9ఫోర్లు, 4సిక్స్‌లు)అర్ధసెంచరీతోకదంతొక్కగా, బెయిర్‌స్టో(47), సూర్యకుమార్(33), తిలక్‌శర్మ(25) రాణించడంతో ముంబై 20 ఓవర్లలో 228/5 స్కోరు చేసింది. ప్రసిద్ధ్ కృష్ణ(2/53), సాయికిషోర్(2/42) రెండేసి వికెట్లు తీశారు. సాయి సుదర్శన్(49 బంతుల్లో 80, 10ఫోర్లు, సిక్స్) ఒంటరిపోరాటం చేయగా, సుందర్(48) ఆకట్టుకున్నాడు. బౌల్ట్ (2/56) రెండు వికెట్లు తీయగా, బుమ్రా, గ్లీసన్, సాంట్నర్, అశ్వని ఒక్కో వికెట్ తీశారు. కట్టుదిట్టంఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 228 పరుగుల భారీ స్కోర్ చేసింది. అనంతరం గుజరాత్ టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 208 పరుగులే చేసి ఓటమిపాలైంది. సాయి సుదర్శన్(49 బంతుల్లో10ఫోర్లు, సిక్స్‌తో 80), వాషింగ్టన్ సుందర్(24 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లతో 48) పోరాడినా ఫలితం లేకపోయింది. కీలక సమయంలో జస్‌ప్రీత్ బుమ్రా(1/27) కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి గుజరాత్ టైటాన్స్ ఓటమిని శాసించాడు. ఆఖరిఓవర్‌లోగుజరాత్‌టైటాన్స్ విజయానికి24 పరుగులుఅవసరమయ్యాయి. క్రీజులో సరైన బ్యాటర్లు లేకపోవడం ముంబై బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో గుజరాత్ టైటాన్స్‌కు ఓటమి తప్పలేదు. అయితే ఈ 24 పరుగుల్లో 22 రన్స్‌ను హార్దిక్ పాండ్యా తమ ఆఖరి ఓవర్‌లో సాధించడం గమనార్హం. గెరాల్డ్ కోయిట్జీ వేసిన ఆఖరి ఓవర్‌లో హార్దిక్ పాండ్యా మూడు భారీ సిక్స్‌లతో ఈ పరుగులు రాబట్టాడు. ఈ ఓవర్‌ను కోయిట్జీ కట్టుదిట్టంగా వేసి 12 పరుగులకే పరిమితం చేసి ఉంటే ఫలితం మరోలా ఉండేది. బుమ్రా వల్ల ముంబై ఇండియన్స్ గెలిచినా గెరాల్డ్ కోయిట్జీ చెత్త ప్రదర్శన కారణంగాఈమ్యాచ్‌లోగుజరాత్ టైటాన్స్ ఓటమిపాలైంది. పేలవ బౌలింగే కాకుండా 4 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద రోహిత్ శర్మ ఇచ్చిన సునాయస క్యాచ్‌ను కూడా కోయిట్జీ వదిలేసాడు. ఈ అవకాశం అందుకున్న రోహిత్ శర్మ ఏకంగా 81 పరుగులు చేశాడు. కోయిట్జీఈక్యాచ్‌పట్టినాఆఖరి ఓవర్‌నుకట్టుదిట్టంగా బౌలింగ్ చేసినా గుజరాత్ టైటాన్స్ సునాయసంగా విజయం సాధించేది.

# అమరావతిపై విమర్శలు సైబరాబాద్ నాటివేనన్న చంద్రబాబు

>>2 దృష్టి మరలదు. అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దాలన్నదే తన లక్ష్యమని చెప్పారు. రాజధాని అభివృద్ధి వల్ల రాష్ట్రానికి భారీగా ఆదాయం వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. లోకేశ్ రాజకీయాల్లో ఎదుగుతున్న యువ నేత తన కుమారుడు నారా లోకేశ్ గురించి కూడా ఆయన మాట్లాడారు. స్టాన్‌ఫర్డ్ నుంచి పీజీ చేసి వచ్చిన తర్వాత ప్రజాసేవ వైపే మొగ్గుచూపారు. రాజకీయాల్లో తన స్థానం తానే సంపాదించుకునేలా కష్టపడుతున్నారు. యువత రాజకీయాల్లోకి రావడం అవసరం అని చెప్పారు. మంచి నాయకులను తయారుచేయడం ముఖ్యం అని అభిప్రాయపడ్డారు. అమరావతి అభివృద్ధిపై వస్తున్న విమర్శలు నిజానికి అభివృద్ధి పట్ల ఉండాల్సిన చింత కాదు. అవి రాజకీయ వ్యూహాలే అని చంద్రబాబు స్పష్టం చేశారు. భవిష్యత్తులో అమరావతి రాష్ట్రానికి గొప్ప ఆదాయ వనరుగా మారుతుందని ఆయన ధీమాగా చెప్పారు.

# చైనాకు మరో బాంబు పేల్చిన ట్రంప్


>>2అణు పరీక్షలు: 2020లో, ట్రంప్ చైనా మరియు రష్యా నుండి పెరుగుతున్న భద్రతా ముప్పులను దృష్టిలో ఉంచుకుని, 28 సంవత్సరాల తర్వాత అణు పరీక్షలు నిర్వహించే ఆలోచనను వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్‌కు సలహా: 2024లో, ట్రంప్, ఇజ్రాయెల్‌కు, ఇరాన్ యొక్క అణు స్థావరాలపై దాడి చేయాలని సలహా ఇచ్చారు. అతను, "ముందుగా అణు స్థావరాలను లక్ష్యంగా చేసుకోండి" అని సూచించారు. చక్రవాతాలపై అణు బాంబ్: 2019లో, ట్రంప్, అమెరికా తీరానికి చేరుకునే ముందు చక్రవాతాలను అణు బాంబ్‌తో అడ్డుకోవాలని ఆలోచనను వ్యక్తం చేశారు. అయితే, ఈ ఆలోచనను శాస్త్రవేత్తలు వ్యతిరేకించారు. తుది విశ్లేషట్రంప్ చైనా పై అణు బాంబ్ ప్రయోగం గురించి పలు సందర్భాల్లో వ్యాఖ్యానించారు. అయితే, ఈ వ్యాఖ్యలు చైనా యొక్క అణు సామర్థ్యాల పెరుగుదల, అమెరికాచైనా సంబంధాలు, మరియు ప్రపంచ భద్రతా వ్యూహాలపై ప్రభావం చూపించాయి. ప్రపంచవ్యాప్తంగా అణు ఆయుధాల పోటీని తగ్గించడానికి, అన్ని దేశాలు అణు నిరాయుధీకరణపై దృష్టి పెట్టాలి.

# గద్దర్ సినీ అవార్డులపై రేవంత్ రెడ్డికి నాగబాబు ధన్యవాదాలు

>>2ఈ చిత్రానికి దర్శకుడిగా బాధ్యతలు వహించిన యదు వంశీకి గద్దర్ అవార్డుల్లో ఉత్తమ తొలి చిత్ర దర్శకుడు అవార్డు లభించడం మరో ముఖ్యమైన విజయంగా నిలిచింది. దీనిపై స్పందించిన నాగబాబుఇది ఆయన ప్రతిభకు దక్కిన మంచి ప్రోత్సాహం, అంటూ ప్రశంసలతో ముంచెత్తారు. తాను తొలిసారిగా నిర్మించిన 'రుద్రవీణ' చిత్రానికి జాతీయ సమైక్యతపై ఉత్తమ చిత్రంగా నర్గీస్ దత్ అవార్డు లభించిందని, ఇప్పుడు అదే తరహాలో తన కుమార్తె నిర్మించిన తొలి చిత్రానికీ అలాంటి గౌరవం దక్కడం యాదృచ్ఛికమని, సంతోషకరమైన సంఘటనఅని నాగబాబు అన్నారు. ఈ సందర్భంగా నిర్మాత నిహారిక, దర్శకుడు యదువంశీతోపాటుచిత్రయూనిట్‌లోనినటీనటులు, సాంకేతిక నిపుణులకు ఆయన పేరుపేరునా శుభాకాంక్షలు తెలియజేశారు.

# జూన్ 2 న తెలంగాణ ప్రభుత్వం ఎన్ని పథకాలు ప్రారంభిస్తుందంటే..!!

జూన్ 2న తెలంగాణ అవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ఈ రోజును ప్రత్యేకంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో పలు పథకాల అమలు తేదీగా ఫిక్స్ చేసింది. ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం, రాజీవ్ యువ వికాసం పథకం తొలి విడత నిధుల మంజూరు, మిగిలిన రైతులకు రైతు భరోసా నిధుల విడుదల, ఉద్యోగుల పెండింగ్ డీఏ ప్రకటన వంటి కీలక అంశాలను అదే రోజున ప్రారంభించనుంది.




**పట్టాల పంపిణీ, ఉద్యోగ నియామకాలు:**

అసైన్డ్ భూములపై సాగు చేస్తున్న పేద రైతులకు పట్టాల మంజూరు చేయడం, గ్రామ పాలన అధికారుల అపాయింట్‌మెంట్‌లు ఇవ్వడం వంటి కార్యక్రమాలూ జూన్ 2నే జరుగనున్నాయి. గ్రామీణ పరిపాలన మెరుగుపర్చే దిశగా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ క్రమంలో గ్రామ పంచాయతీ ఆఫీసర్ (జీపీవో) పోస్టుల భర్తీకి ముందడుగు వేసింది. దాదాపు 3,500 మందికి రెవెన్యూ శాఖలో రీఅపాయింట్‌మెంట్ లెటర్లు అందించనున్నట్లు సమాచారం. ఇదే సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్లపై కీలక ప్రకటన వచ్చే అవకాశాలు ఉన్నాయి. జూన్ 3న రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులుజూన్ 3న రాష్ట్రవ్యాప్తంగారెవెన్యూసదస్సులునిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. భూ సమస్యల పరిష్కారం, రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన వంటి అంశాలపై ఈ సదస్సుల్లో చర్చించి పరిష్కారాలు అందించనున్నారు. పైలెట్ ప్రాజెక్టుగా కొన్ని మండలాల్లో ఇప్పటికే విజయవంతంగా నిర్వహించిన ఈ కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని అధికారులు తెలిపారు. రైతు భరోసా పథకం కింద మే నెలలో ఇవ్వాల్సిన నిధులు జూన్ 3న విడుదల చేయబోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగాఈకార్యక్రమాల తోపండగవాతావరణం నెలకొననుంది.




## నేటి ఉంచి డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తు

తెలంగాణరాష్ట్రంలోని ప్రముఖ ఆచార్య జయశంకర్‌వ్యవసాయ, కొండా లక్ష్మణ్ ఉద్యాన, పీవీ నరసింహారావు పశువైద్య విద్యాలయాల పరిధిలోని కళాశాలల్లో 202526విద్యాసంవత్సరానికి గానూ బీఎస్సీ వ్యవసాయం, బీఎస్సీ ఉద్యాన, బీటెక్‌వ్యవసాయ ఇంజినీరింగ్ బీటెక్ ఆహారసాంకేతికత, బీఎస్సీ హోంసైన్స్ బీఎఫ్ఎస్‌సీ, బీవీఎస్‌సీకోర్సుల్లోప్రవేశానికిశుక్రవారం(మే30న) నోటిఫికేషన్ విడుదలైంది. ఈనోటిఫికేషన్‌కుసంబందిం వే 31 ఉదయం 10 గంటల నుంచి జూన్28సాయంత్రం 5 గంటల వరకు విద్యార్థులుఆన్‌లైన్‌లోదరఖాస్తు చేసుకోవచ్చు. **ప్రవేశానికి అర్హత:**ఈ కోర్సులకు దరఖాస్తు చేసుకునే విద్యార్థులు తప్పనిసరిగా నితిశిదినిగి 2025 (తెలంగాణ స్టేట్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్ ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్) లో అర్హత సాధించి ఉండాలి.

**ప్రవేశాల కొరకు కోర్సుల వివరాలు:**

ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం(PJTSAU):వ్యవసాయ వర్సిటీ పరిధిలోని ఏడు బీఎస్సీ వ్యవసాయకళాశాలల్లో 615 సాధారణ సీట్లు, 365సెల్ఫ్‌ఫైనాన్స్ (ఎస్ఎఫ్)సీట్లు బీఎస్సీ కమ్యూనిటీసైన్స్‌లో38సాధారణ, ఎస్ఎఫ్‌సీట్లుబీటెక్‌ఫుడ్‌టెక్నాలజీలో 25సాధారణ, 5ఎస్ఎఫ్ సీట్లుఉద్యాన వర్సిటీ పరిధిలో మూడు కళాశాలల్లో 200 సాధారణ, 34 ఎస్ఎఫ్‌సీట్లు ఉన్నాయి. పశువైద్య వర్సిటీ పరిధిలోని మూడు పశువైద్య కళాశాలల్లో 185 సాధారణ, 15 ఎస్ఎఫ్‌సీట్లు, ఫిషరీ సైన్స్ కళాశాలలో 28 సీట్లు భర్తీ అవుతాయి. రాష్ట్ర పునర్‌వ్యవస్థీకరణ చట్టం కింద గత పదేళ్లుగా 85 శాతం స్థానికులకు, 15 శాతం ఏపీ విద్యార్థులకు కోటా ఉండగా, ఈసారి మొత్తం సీట్లను తెలంగాణ విద్యార్థులతోనే భర్తీ చేయనున్నారు. ఎస్సీ వర్గీకరణను ఈ ప్రవేశాల్లో తొలిసారిగా అమలు చేయనున్నారు. ప్రత్యేక కోటాలు – పేద, రైతు కుటుంబాల విద్యార్థులకు అవకాశం: ఈసారి ప్రవేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం అనేక నూతన ప్రయోగాలు చేసింది. ముఖ్యంగా రైతు కుటుంబాలకు, పేదవర్గాల విద్యార్థులకు ప్రాధాన్యత ఇస్తూ ప్రత్యేక కోటాలు ఏర్పాటు చేశారు. భూమిలేని వ్యవసాయ కూలీలకు 15 సీట్లు – విద్యార్థికి లేదా తల్లిదండ్రులకు జాబ్ కార్డ్ ఉండాలి. 4వ తరగతి నుండి ఇంటర్ వరకు ప్రభుత్వ విద్యా సంస్థలలో కనీసం 4 సంవత్సరాలు చదివి ఉండాలి. భూమిలేదని తహసీల్దార్ ధ్రువీకరణ పత్రం అవసరం.



# కేరళ కమ్యూనిటీ ఈవెంట్‌కు పాక్ మాజీ క్రికెటర్ల ఆహ్వానం పై నెటిజన్ల ఆగ్రహం

ఏప్రిల్ 22న జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన పాశవిక ఉగ్రదాడిలో ముష్కరులు అమాయకులైన 26 మంది పర్యాటకులను పొట్టనబెట్టుకున్న విషయం తెలిసిందే. దీంతో భారత్ ప్రతీకారంగా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లలో ఆపరేషన్‌సిందూర్ పేరిట క్షిపణి దాడులు నిర్వహించింది. ఇది తట్టుకోలేని పాక్ భారత సరిహద్దు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని డ్రోన్, మిస్సైల్స్ దాడులకు పాల్పడింది. ఈనేపథ్యంలో భారత్, పాక్ మధ్య ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. అయితే, దుబాయిలో కేరళ కమ్యూనిటీ నిర్వహించిన ఓ ఈవెంట్‌కు పాకిస్థానీ మాజీ క్రికెటర్లు షాహిద్ అఫ్రిది, ఉమర్ గుల్‌ను ఆహ్వానించడం ఇప్పుడు దుమారం రేపుతోంది. పహల్గామ్ ఉగ్రదాడి, పాక్ యుద్ధం విషయాలను మరిచి ఆ దేశ క్రికెటర్లను పిలవడమేంటని నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అఫ్రిది చాలాసార్లు ఇండియాకు వ్యతిరేకంగా మాట్లాడిన విషయం గుర్తులేదా అని మండిపడుతున్నారు. విషపూరితపహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత కూడా అఫ్రిది భారత వ్యతిరేక వ్యాఖ్యలు చేశారని, భారత్‌పై విజయం సాధించామంటూ అక్కడి ప్రజలు చేసిన ర్యాలీలోనూ అతడు పాల్గొన్నాడని గుర్తు చేసి ఫైర్ అవుతున్నారు. అలాంటి వ్యక్తికి కేరళ కమ్యూనిటీ నుంచి ఘన స్వాగతం లభించడాన్ని తప్పుబడుతున్నారు."ఇది ఎంత సిగ్గుచేటు ముఖ్యంగా పహల్గామ్ ఉగ్రవాద దాడి, భారతదేశంపై అతని విషపూరిత వైఖరి, తెలిసి కూడా దుబాయ్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో కేరళీయులు ఈ భారత వ్యతిరేక పాకిస్థానీని 'బూమ్ బూమ్' అంటూ స్వాగతించారు" అని ఓ యూజర్ ఎక్స్ (ట్విట్టర్)లో ఈవెంట్ తాలూకు వీడియో పోస్ట్ చేశారు.

# తెలంగాణలో మరో గ్రీన్ ఫీల్డ్ హైవే..ఎక్కడంటే?

తెలంగాణలో రహదారి విస్తరణకు మరో కీలక ముందడుగు పడింది. ఎనిమిదేళ్లుగా వివిధ కారణాల వల్ల పెండింగ్‌లో ఉన్ననిజామాబాద్ జగ్దల్‌పూర్ జాతీయ రహదారి (విబీ63) విస్తరణ పనులకు పర్యావరణ, అటవీశాఖ అనుమతులు లభించాయి. దీంతో ఈ ప్రాజెక్టుకు మార్గం సుగమమైంది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్రానికి ప్రతిపాదనలు వెళ్లగా త్వరలోనే పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ జాతీయ రహదారి ని నాలుగు వరుసలుగా విస్తరించనున్నారు. ఇది ఆర్మూర్, బాల్కొండ, కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి నియోజకవర్గాల మీదుగా మంచిర్యాల వద్దనున్న క్యాతన్‌పల్లి వరకు కొనసాగుతుంది. 2016లో కేంద్ర ప్రభుత్వం భారతమాల పరియోజన ప్రాజెక్టు కింద గ్రీన్ ఫీల్డ్ అలైన్‌మెంట్‌ను ప్రతిపాదించింది. ఇందులో భాగంగా రాయపట్నం గోదావరి వంతెనకు సమాంతరంగా కొత్తపల్లి వద్ద మరో నూతన వారధిని నిర్మించనున్నారు. జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ జనావాసాలకు దూరంగా కొండలు, గుట్టలు, ప్రభుత్వ భూముల గుండా సాధ్యమైనంత తక్కువ భూసేకరణతో ఈ విస్తరణ పనులు చేపట్టాలని ప్రణాళికలు రూపొందించింది. గత ఏడాది అక్టోబరులోశాటిలైట్ సర్వే నిర్వహించింది. అనంతరం నిజామాబాద్ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ఆర్డీవోలు రైతులతో సమావేశమై భూసేకరణ ప్రక్రియను ప్రారంభించారు. పిలిచేందుకు (విబీతి।) ఏర్పాట్లు చేస్తోంది. ఈ రహదారి పూర్తయితే నిజామాబాద్ నుంచి మంచిర్యాల వరకు ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది, ఇది ఆయా ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని అంచనా వేస్తున్నారు.


# ఏపీలోని ఆ జిల్లాలో బంగారం సహా విలువైన ఖనిజాలు

ఆంధ్రప్రదేశ్‌ప్రభుత్వంరాష్ట్రంలోని ఖనిజ సంపదను సమర్థవంతంగా వినియోగించుకునే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. ఖనిజాల అన్వేషణ కోసం నోటిఫైడ్ ప్రైవేట్ ఏజెన్సీలను ఆహ్వానిస్తున్నట్లుమంత్రి కొల్లురవీంద్రవెల్లడించారు. ముఖ్యంగా సున్నపురాయి, మాంగనీస్, బంగారం వంటి ఖనిజాల విస్తృత నిక్షేపాలు రాష్ట్రంలో ఉండటంతో, వాటిని పరిశీలించి పరిశ్రమల అభివృద్ధికి దోహదపడేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. విజయవాడలో జరిగిన గనుల సదస్సులో ఖనిజాల అన్వేషణ, వెలికితీత, వేలం తదితర అంశాలపై చర్చలు జరగగా, కేంద్ర గనుల శాఖ సహకారంతో రాష్ట్రం ఖనిజ రంగంలో ముందడుగు వేయనున్నట్లు స్పష్టం చేశారు. మైనింగ్ పరిశ్రమలకు ప్రభుత్వ మద్దతుఖనిజాల వెలికితీత ద్వారా మైనింగ్ ఆధారిత పరిశ్రమలను ఏర్పాటు చేస్తే రాష్ట్రంలో భారీగా ఉపాధి అవకాశాలు కలుగుతాయని మంత్రి రవీంద్ర తెలిపారు. కేంద్ర గనుల శాఖ నిర్దేశించిన 'స్టేట్ మైనింగ్ రెడీనెస్ ఇండెక్స్"లో ఏపీ మూడు 'ఏ' గ్రేడ్ రాష్ట్రాల్లో ఒకటిగా నిలిచిందని చెప్పారు. ఈ సమావేశంలో జీఎస్ఐ, ఐబీఎం, ఎంఈసీఎల్ ప్రతినిధులు పాల్గొనడం గమనార్హం. పరిశ్రమలు పెట్టుబడులు పెట్టేలా ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరించేందుకు సిద్ధంగా ఉందన్నారు. దీనివల్ల రాష్ట్ర ఆర్థిక స్థితిగతుల పటిష్టతతో పాటు యువతకు ఉపాధి అవకాశాలుపెరుగుతాయనిఅభిప్రాయపడ్డారు. విద్యుత్ రంగంలో వేగవంతమైన అభివృద్ధిమరోవైపు, రాష్ట్ర విద్యుత్ రంగాన్ని బలోపేతం చేసేందుకు



ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎగువ సీలేరులో 1,350 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ ప్రాజెక్టుకు త్వరలో శంకుస్థాపన జరగనుందని తెలిపారు. జెన్‌కో చేపట్టిన ప్రాజెక్టులను వేగంగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అటవీ భూముల అనుమతుల విషయాన్ని వేగంగా పూర్తిచేయాలని సూచించారు. అలాగే 2027 జనవరి నాటికి పోలవరం హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టును పూర్తి చేస్తామని జెన్‌కో ఎండీ చక్రధర్ బాబు తెలిపారు. ఇవన్నీ కలిపి చూస్తే, ఖనిజం నుంచీ విద్యుత్ రంగం వరకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని స్పష్టమవుతోంది.

# కవిత పార్టీ మారడంపై స్పందించిన కేశవరావు



తెలంగాణ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ పార్టీలో చేరతారనే ఊహాగానాలపై కాంగ్రెస్ సీనియర్ నేత, ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావుఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఆమె చేరిక వల్ల పార్టీకి నిజంగా ప్రయోజనం ఉంటుందని భావిస్తే అభ్యంతరం ఉండాల్సిన అవసరం లేదని అయితే ఆమె వల్ల పార్టీకి పెద్దగా మేలు జరుగుతుందని తాను అనుకోవడం లేదని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ కేకే ఈ వ్యాఖ్యలు చేశారు. కవిత మాటలను కాంగ్రెస్ పార్టీలో ఎవరూ అంత సీరియస్‌గా తీసుకుంటున్నట్లు తనకు అనిపించడం లేదని ఆయన అన్నారు. తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని, కాంగ్రెస్ పార్టీలోనే తన తుదిశ్వాస విడుస్తానని కేశవరావు తెలిపారు. గతంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కాంగ్రెస్ సుముఖత చూపనందునే తాను పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరాల్సి వచ్చిందని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. కేశవరావు 'ఆపరేషన్ కగార్' అంశంపై కూడా ఆయన స్పందించారు. శాంతియుత చర్చలకు వస్తామని ఒకవైపు నుంచి ప్రతిపాదన వస్తే, దానిని ఎందుకు స్వాగతించకూడదని ఆయన ప్రశ్నించారు. మావోయిస్టులకు వ్యతిరేకంగా చేపట్టే ఆపరేషన్ల గురించి తాను పార్లమెంటులోనే మాట్లాడానని గుర్తు చేశారు. 'ఆపరేషన్ సిందూర్' విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేవనెత్తిన ప్రశ్నలకు బీజేపీ సమాధానం చెప్పాలని కేకే డిమాండ్ చేశారు. భారత్‌పాకిస్థాన్ మధ్య ఆరు యుద్ధాలు జరిగాయని, సైనిక చర్యలకు రాజకీయ ప్రమేయం ఎందుకని ఆయన నిలదీశారు. యుద్ధంలో గెలిచి పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పాలనుకుంటున్న తరుణంలో, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వంటి వారి మాటలతో కాల్పుల విరమణ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ఆయన ప్రశ్నించారు. తీళిళీ లో సీనియర్ నాయకుడు అయిన కె. కేశవ రావు ఈ నిర్దిష్ట ఆరోపణలను బహిరంగంగా ప్రస్తావించలేదు. అయితే, తీళిళీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. టి. రామారావు మరియు ఇతర సీనియర్ నాయకులు ఈ విషయంపై మౌనంగా ఉన్నారు. ప్రస్తుతం తన ఎర్రవెల్లి ఫామ్‌హౌస్‌లో ఉన్న కెసిఆర్, పరిస్థితిపై వ్యాఖ్యానించవద్దని పార్టీ సభ్యులకు సూచించినట్లు నివేదికలు సూచిస్తున్నాయి. సంబంధిత పరిణామంలో, మాజీ ఎంపీ మరియు సీనియర్ తీళిళీ నాయకుడు బి. వినోద్ కుమార్ పార్టీ వ్యవహారాలపై కవిత బహిరంగ విమర్శలను తక్కువ చేసి, రాజకీయ వివాదాలు పార్టీలలో మరియు కుటుంబాలలో సర్వసాధారణమని అన్నారు. కవిత ఆందోళనలను ఆయన అంగీకరించారు కానీ ఆమెపై షోకాజ్ నోటీసు వంటి ఎటువంటి క్రమశిక్షణా చర్యలు తీసుకోబడలేదని స్పష్టం చేశారు. కె. కేశవ రావు నుండి అధికారిక ప్రకటనలు ప్రస్తుతం లేకపోవడంతో, భవిష్యత్తులో ఆయన కవిత ఆరోపణలను పరిష్కరిస్తారో లేదో చూడాలి. తీళిళీలో సీనియర్ నాయకుడు కె. కేశవ రావు ఈ నిర్దిష్ట ఆరోపణలను బహిరంగంగా ప్రస్తావించలేదు.